# Model Paper
# జాతీయాదాయం

1. స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో జాతీయాదాయాన్ని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేసినది ఎవరు?
   1. V.K.R.V.రావు  2. దాదాభాయి నౌరోజి
   3. P.C.మహల్‌నొబిస్  4. J.R.హిక్స్

2. దేశీయ ఉత్పత్తి అనగా?
   1. దేశ భౌగోళిక సరిహద్దులలో దేశీయులచే చేయబడే ఉత్పత్తి.
   2. దేశ భౌగోళిక సరిహద్దులలో దేశీయులు మరియు ఇతరులచే చేయబడే ఉత్పత్తి.
   3. దేశీయులచే దేశంలోపలగాని దేశాల బయటగాని చేసే ఉత్పత్తి
   4. దేశ భౌగోళిక సరిహద్దులలో ఇతరుల మాత్రమే చేసే ఉత్పత్తి.

3. భారత ఆర్థిక వ్యవస్థలో ద్వితీయ రంగము దేనిని కలిగి ఉండలేదు.
   1. తయారీ రంగము
   2. నిర్మాణము
   3. గనులు త్రవ్వకం
   4. విద్యుత్ గ్యాస్, నీటి సరఫరా

4. మార్కెట్ ధరలలో నికర దేశీయోత్పత్తి దీనికి సమానము?
   1. GNP−మూలధన వినియోగము
   2. GNP−నికర విదేశీకారకాదాయం
   3. GDP−మూల ధన వినియోగము
   4. GDP+నికర విదేశీకారకాదాయం

5. V.K.R.V. రావు దేనికి ఎక్కువ సేవలు అందించెను?
   1. సంక్షేమ అర్థశాస్త్రం
   2. పాక్షిక సమతౌల్య సమతౌల్య విశ్లేషణ
   3. జాతీయ ఆదాయ అకౌంట్లు
   4. పేదరికము

6. స్థూల జాతీయోత్పత్తికి, స్థూల దేశీయోత్పత్తికి మధ్యగల తేడా దీనికి సమానము?
   1. స్థూల విదేశీ పెట్టుబడి
   2. నికర ఎగుమతులు
   3. నికర విదేశీకారకాదాయము
   4. నికర విదేశీ పెట్టుబడి

7. క్రింది వానిలో విత్త వ్యవహారము(Financial Transaction) ఏది?
   1. ప్లాట్ (Plot) కొనుగోలు అమ్మకము
   2. ఆహారధాన్యాల కొనుగోలు అమ్మకము
   3. భవనము కొనుగోలు, అమ్మకము
   4. షేర్లు అమ్మకము, కొనుగోలు.

8. జనాభా వృద్ధి రేటు 2%, స్థూల జాతీయోత్పత్తి వృద్ధిరేటు 8% అయితే తలసరి ఆదాయ వృద్ధి రేటు?
   1. 7%  2. 4%
   3. 6%  4. 10%

9. వాస్తవ జాతీయ ఆదాయాన్ని ఎలా పొందవచ్చు?
   1. వస్తు ఉత్పత్తిని గణించుట ద్వారా
   2. NNPని డిప్లేట్ చేయుట ద్వారా
   3. NNPని ఇన్‌ప్లేట్ (Inflating NNP)చేయుట ద్వారా
   4. NNPని రిప్లేట్ చేయుట (reflating NNP)ద్వారా

10. వ్యష్టి ఆదాయము, వ్యయార్హ ఆదాయము మధ్య తేడా దీనికి సమానము?
   1. వినియోగ వ్యయము
   2. వ్యష్టి పన్నులు
   3. తరుగుదల
   4. పొదుపు

11. జాతీయదాయ గణనలో దీనిని మినహాయిస్తారు?
   1. పాత యంత్రం అమ్మగా వచ్చిన ఆదాయము
   2. లాటరీలు ద్వారా వచ్చే ఆదాయము
   3. షేర్లు అమ్మకం వల్ల వచ్చిన ఆదాయము
   4. పైవన్నియు

12. 2010-11 ఆర్థిక సర్వే ప్రకారము, 2010-11 (Advanced అంచనాలు), సంవత్సరానికి ప్రస్తుత ధరలలో భారత స్థూల దేశీయోత్పత్తి ఎంత ఉండగలదని అంచనా వేసెను?
   1. 49,86,426 కోట్లు
   2. 55,82,623 కోట్లు
   3. 65, 50, 271 కోట్లు
   4. 78,77,947 కోట్లు

13. వాస్తవ జాతీయ ఆదాయము ఎప్పుడు ప్రభావితము చెందును అనగా?
   1. ప్రజలు ఎక్కువగా త్రాగుట వలన (People take more to drink)
   2. ఉత్పత్తి ప్రక్రియలో ఒడిదుడుకులు ఉన్నప్పుడు
   3. ఉత్పత్తి నిరంతరంగా పెరిగినప్పుడు
   4. ధరలు నిరంతరంగా పెరిగినప్పుడు

14. 2010 మానవాభివృద్ధి నివేదిక ప్రకారము క్రింది దేశాలలో తక్కువ ఆయుర్థాయుం గల దేశము?
   1. భారతదేశము
   2. బంగ్లాదేశ్
   3. పాకిస్తాన్
   4. ఇరాన్

15. దాదాబాయి నౌరోజి మన దేశంలో మొదటి సారిగా జాతీయ ఆదాయాన్ని అంచనా వేసినప్పుడు జాతీయ, తలసరి ఆదాయాలు వరుసగా
   1. రూ. 1689 కోట్లు, రూ. 62
   2. రూ. 250కోట్లు, రూ. 30
   3. రూ. 240 కోట్లు, రూ. 25
   4. రూ. 340 కోట్లు, రూ. 20

16. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థిర ధరలలో GSDPని అంచనా వేసేందుకు ప్రస్తుతం తీసుకొనే ఆధార సంవత్సరం?
   1. 1993-94
   2. 1999-2000
   3. 2000-2001
   4. 2004-2005

17. సాధారణంగా జాతీయదాయం అనగా
   1. మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి
   2. మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి
   3. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి
   4. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి

18. స్థిర ధరలలో ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా భారత స్థూల దేశీయోత్పత్తి అత్యధికంగా నమోదైన సంవత్సరం ఏది?
   1. 10వ ప్రణాళిక చివరి సంవత్సరం
   2. 7వ ప్రణాళిక చివరి సంవత్సరం
   3. 7వ ప్రణాళిక 4వ సంవత్సరం
   4. 10వ ప్రణాళికలో 2వ సంవత్సరం

19. క్రింది వానిలో ఆంధ్రప్రదేశ్‌లో స్థూల రాష్ట్ర ఉత్పత్తిని గణించేందుకు ఉపయోగించే పద్ధతి?
   1. నికర ఆదాయ పద్ధతి మాత్రమే
   2. నికర ఆదాయ, వ్యయ పద్ధతి మాత్రమే
   3. నికర ఆదాయ, ఉత్పత్తి, వ్యయ పద్ధతులు
   4. నికర ఉత్పత్తి పద్ధతి మాత్రమే.

20. బదిలీ చెల్లింపులను జాతీయాదాయ అకౌంట్లలో తీసుకోక పోవడానికి కారణము?
   1. అవి ఆర్థిక కార్యకలాపాలకు చెల్లించే ప్రతిఫలాలు కావు
   2. వాటిని ఖచ్చితంగా గణించే మార్గం లేదు.
   3. అవి వ్యష్టి ఆదాయంలో అప్పటికే భాగమై ఉంటాయి.
   4. అవి కంపెనీ లాభాలలో భాగమై ఉంటాయి. కాబట్టి.

21. ఆంధ్రప్రదేశ్‌లో మానవాభివృద్ధి సూచిని నిర్మించే బాధ్యత ఇది చేపట్టినది
   1. రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ
   2. ఆర్థిక సామాజిక అధ్యయన కేంద్రము
   3. కేంద్ర గణాంక సంస్థ
   4. రాష్ట్ర ప్రణాళికా బోర్డు

22. ఆంధ్రప్రదేశ్ మానవాభివృద్ధి సూచిలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా

1. క్రిష్టా 2. తూర్పు గోదావరి
3. హైదరాబాద్ 4. విశాఖపట్నం

23. ఆంధ్రప్రదేశ్‌లో 2010-11 సంవత్సరం అడ్వాన్స్‌డ్ అంచనాలలో ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయం సుమారు?

1. 40వేలు 2. 50వేలు
3. 60వేలు 4. 70వేలు

24. స్థిర ధరలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక, అత్యల్ప తలసరి ఆదాయం గల జిల్లాలు.

1. హైదరాబాద్, విజయనగరం
2. విశాఖపట్నం, శ్రీకాకుళం
3. విశాఖపట్నం, విజయనగరం
4. హైదరాబాద్, శ్రీకాకుళం

25. 11వ పంచవర్ష ప్రణాళిక మొదటి 4 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నమోదు చేసుకున్న సగటు వృద్ధి రేటు?

1. 7.93% 2. 8.16%
3. 5.3% 4. 9.2%

26. రెండు సార్లు లెక్కింపువల్ల కలిగే ఫలితము?

1. జాతీయ ఉత్పత్తి అల్పంగా అంచనా వేయబడును
2. జాతీయ ఉత్పత్తి అధికంగా అంచనా వేయబడును
3. జాతీయ ఉత్పత్తికి సంబంధించి తప్పుత్రోవ పట్టించే ముగింపు వచ్చును
4. ఏదీకాదు

27. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయాదాయం గణించేటప్పుడు ఆర్థిక వేత్తలు ఎదుర్కొనే సమస్య?

1. భావనాత్మక సమస్యలు
2. గణాంక సమస్యలు
3. భావనాత్మక, మరియు గణాంక సమస్యలు
4. భావనాత్మక మరియు గణాంక సమస్యలు రెండూ కావు.

28. స్థూల జాతీయాదాయంను దీనిని కలుపుట ద్వారా పొందవచ్చు.

1. శ్రామికుల ఆదాయము
2. ఆస్తులు, వ్యవస్థాపన నుంచి వచ్చే ఆదాయము
3. స్వయం ఉపాధిలో వచ్చే మిశ్రమ ఆదాయం
4. పైవన్నియు

29. తరుగుదల అనేది, దీనియొక్క కోల్పోయిన విలువ

1. వినియోగ వస్తువులు 2. మూలధన ఆస్తులు
3. చర ఆస్తులు 4. అంతిమ వస్తువులు

30. తలసరి ఆదాయము ఈ సందర్భంలో పెరుగును?

1. GNP మరియు జనాభా ఒకే రేటులో పెరిగినపుడు
2. GNP మరియు జనాభా రెండూ తగ్గినపుడు
3. జనాభా కంటే GNP పెరుగుదల వేగంగా ఉన్నప్పుడు
4. జనాభా పెరుగుదల కంటే GNP పెరుగుదల నెమ్మదిగా ఉన్నప్పుడు

31. ప్రస్తుతం భారతదేశంలో ప్రాథమికరంగం నుంచి వచ్చిన ఆదాయము

1. సేవారంగం కంటే ఎక్కువగాను, ద్వితీయరంగం కంటే తక్కువగా ఉన్నది
2. ద్వితీయ, తృతీయ రంగాల కంటే ఎక్కువగా ఉంది
3. ద్వితీయ, తృతీయ రంగాల కంటే తక్కువ ఉంది
4. తృతీయ రంగం కంటే తక్కువగాను, ద్వితీయ రంగం కంటే ఎక్కువగాను ఉన్నది.

32. "వాస్తవ ప్రవాహం నుంచి ద్రవ్యప్రవాహం అవిర్భవిస్తుంది". క్రింది వానిలో ఒకటి ఈ వ్యాఖ్యానానికి సంబంధించినది కాదు?

1. వేతన చెల్లింపులు 2. వస్తువుకు చెల్లించే ధరలు
3. బాటకం చెల్లింపులు 4. పింఛను చెల్లింపులు

33. NNP కంటే GNP ఎక్కువగా ఉండేది

1. మొత్తం పన్నులు పరిమాణాము
2. ప్రభుత్వ వ్యయము
3. బదిలీ చెల్లింపులు
4. స్థూల పెట్టుబడికి, నికరపెట్టుబడికి మధ్య గల వ్యత్యాసం

34. GNP Gap( GNPఅంతరము) దీని మధ్య తేడాను తెలుపును
1. GNPకి NNPకి మధ్య తేడా
2. NNP–కాలుష్యము
3. ద్రవ్యోల్బణం–NNP
4. సంవత్సరంలో ఉత్పత్తి చేయగల గరిష్ట GNP–వాస్తవ GNP

35. GNPలో గాని, NNPలో గాని ఇది కలిసి ఉండదు.
1. తరుగుదల
2. సేవల ఉత్పత్తి
3. పర్యావరణ కాలుష్యానికయ్యే సాంఘిక వ్యయం
4. పైవన్నియు

36. భారతదేశంలో మొదటి పంచవర్ష ప్రణాళిక నుంచి
1. జాతీయ ఆదాయం పెరుగుతుంది. తలసరి ఆదాయం మారలేదు
2. జాతీయాదాయం పెరుగుతుంది. కాని తలసరి ఆదాయం తగ్గుతున్నది
3. జాతీయాదాయం పెరుగుతుంది. తలసరి ఆదాయం తక్కువ రేటుతో పెరుగుతోంది.
4. జాతీయ, తలసరి ఆదాయాలు రెండూ వేగంగా పెరుగుతున్నవి

37. 1949 జాతీయాదాయ కమిటీలో సభ్యులు
1. మహల్ నోబిస్, దాదాబాయ్ నౌరోజీ, గాడ్గిల్
2. వకీల్, బ్రహ్మానందం, మహల్ నోబిస్
3. V.K.R.V.రావు, మహల్ నోబిస్, సైమన్ కుజ్‌నెట్స్
4. మహల్ నోబిస్, గాడ్గిల్, V.K.R.V.రావు

38. క్రిందివానిలో జాతీయ ఆదాయ అకౌంట్‌లో కలిపేది?
1. గృహిణి సేవలు
2. స్మగ్లర్ ఆదాయం
3. నైట్ వాచ్‌మెన్ సేవలు
4. సన్యాసుల సేవలు (Monks)

39. మార్కెట్ ధరలలో జాతీయ ఆదాయం కంటే, స్థిర ధరలలో జాతీయ ఆదాయం ఎప్పుడు ఎక్కువగా ఉంటుంది. అనగా?
1. ధరలు తగ్గుతున్నప్పుడు
2. ధరలు పెరుగుతున్నప్పుడు
3. స్థిర ధరలు ఉన్నప్పుడు
4. వ్యయాలు మారుతున్నప్పుడు

40. 2010–11 అడ్వాన్స్‌డ్ అంచనాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి వివిధ రంగాలు అందించే వాటాలు తగ్గుచున్న క్రమంలో
1. సేవలు–వ్యవసాయం–పరిశ్రమలు
2. సేవలు–పరిశ్రమలు– వ్యవసాయం
3. పరిశ్రమ–వ్యవసాయం– సేవలు
4. వ్యవసాయం–సేవలు–పరిశ్రమ

41. భారత ఆర్థిక వ్యవస్థలో ఆదాయ మదింపు పద్ధతిని ఈ రంగంలో లభించే ఆదాయాన్ని గణించేందుకు ఉపయోగించుట లేదు?
1. బ్యాంకింగ్, భీమా
2. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా
3. రిజిస్టర్డ్ మాన్యూపెక్చరింగ్ ఎస్టా బ్లిష్‌మెంట్
4. ప్రభుత్వ పాలన

42. పిగు వైపరిత్యము దీనికి సంబంధించినది?
1. అల్ప ఉద్యోగితకు వేతన కోత అవసరము
2. ఆదాయం పెరిగే కొద్ది ద్రవ్య ఉపాంత ప్రయోజనం క్షీణిస్తుంది.
3. జాతీయ ఆదాయ అకౌంట్‌లో భర్తకి భార్య చేసే చెల్లింపులేని సేవలు తీసుకోకపోవడం
4. ఏదీ కాదు

43. క్రింది వానిలో సరియైన వాక్యమేది?
ఉత్పత్తి విలువ మరియు విలువ చేర్పు మధ్యతేడా క్రింది వానిలో ఒకటి తెలిస్తే చూపవచ్చు.
1. మధ్యంతరాల ఉత్పాదకాల విలువ
2. నికర పరోక్ష పన్నుల విలువ
3. దిగుమతుల విలువ
4. స్థిర మూలధనపు వినియోగపు విలువ

44. వ్యయార్హాదాయమునకు గృహరంగం చెల్లించే ప్రత్యేక్ష పన్నులు చేరిస్తే అది దీనిని సమానము?
1. కారక ధరలలో నికర జాతీయోత్పత్తి
2. మార్కెట్ ధరలలో నికర దేశీయోత్పత్తి
3. వ్యష్టి ఆదాయము
4. ప్రైవేటు ఆదాయము

45. జాతీయాదాయం నుంచి వ్యయార్హాదాయాన్ని పొందేందుకు
1. ఆదాయ పన్నులను చేర్చి బదిలీ చెల్లింపులను కూడా చేర్చాలి.
2. ఆదాయ పన్నులను చేర్చి బదిలీ చెల్లింపులను తీసివేయాలి.
3. ఆదాయ పన్నులను తీసివేసి బదిలీ చెల్లింపులు కలపాలి
4. ఆదాయ పన్నులను తీసివేసి బదిలీ చెల్లింపులు కూడా తీసివేయాలి.

46. పెట్టుబడి దీనికి ప్రాతినిధ్యం వహించును?
1. ఆదాయ ప్రవాహాన్ని తగ్గించును.
2 ఆదాయ ప్రవాహాన్ని పెంచును.
3. ఆదాయ ప్రవాహాన్ని తగ్గించును మరియు పెంచును.
4. ఏదీకాదు

47. మార్కెట్ ధరలలో GNP 500 కోట్లు, నికర విదేశీకారకాదాయం 50 కోట్లు, పరోక్ష పన్నులు 40 కోట్లు, సబ్సిడీలు 20 కోట్లు అయితే ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్టా GDP ఎంత?

| | |
|---|---|
| 1. 470 కోట్లు | 2. 490 కోట్లు |
| 3. 610 కోట్లు | 4. 430 కోట్లు |

48. నాలుగు రంగాల ఆర్థిక వ్యవస్థలో ఆదాయ చక్రీయ ప్రవాహానికి ఛిద్రాలు (Leakages)గా పని చేసేవి?

| | |
|---|---|
| A. పొదుపు | B. పెట్టుబడి |
| C. పన్నులు | D. దిగుమతులు |
| E. ప్రభుత్వ వ్యయం | F. ఎగుమతులు |

క్రింది కోడ్‌లను ఉపయోగించి సరియైనది ఎన్నుకొనుము?

| | |
|---|---|
| 1. A,B,C | 2. A,C,D |
| 3. A,C,E | 4. C,D,F |

49. హిందూ వృద్ధి రేటు అనగా?
1. స్వామినాథన్ చే చెప్పబడి వ్యవసాయ వృద్ధి 3.5% ఉండుట
2. రాజ్‌క్రిష్ణచే చెప్పబడి జాతీయాదాయ వృద్ధి 3.5% ఉండుట
3. అమర్త్యసేన్‌చే ఉపయోగించబడి ఆర్థిక వృద్ధి 3.5% ఉండుట
4. రాజ్ క్రిష్ణచే ఉపయోగించబడి మొదటి మూడు దశకాలలో జాతీయాదాయ వృద్ధి 3.5% ఉండుట

50. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి కంటే మార్కెట్ ధరలలో నికర జాతీయోత్పత్తి ఎప్పుడు ఎక్కువ ఉంటుంది. అనగా?
1. ప్రభుత్వ సబ్సిడీలు > పరోక్ష పన్నులు
2. ప్రభుత్వ సబ్సిడీలు < పరోక్ష పన్నులు
3. ప్రభుత్వ సబ్సిడీలు = పరోక్ష పన్నులు
4. ప్రభుత్వ సబ్సిడీలు $\geq$ పరోక్ష పన్నులు

51. ప్రభుత్వ రుణంపై వడ్డీ
1. ఇది NNPలో భాగం కాని జాతీయదాయంలో భాగం కాదు
2. ఇది మిగిలిన వడ్డీ ఆదాయం వలె భావించబడుతుంది
3. జాతీయాదాయంలో భాగం కాదు, ప్రైవేటు ఆదాయంలో భాగం
4. జాతీయాదాయంలో భాగం కాని ప్రైవేటు ఆదాయంలో భాగం కాదు

52. ఆర్థిక వృద్ధి, మానవాభివృద్ధికి మధ్య సంబంధమునకు, సంబంధించి
ఎ) అధిక మానవాభివృద్ధి తక్కువ ఆర్థిక వృద్ధి స్థాయి వద్ద కూడా జరగవచ్చు
బి) అధిక ఆర్థికవృద్ధి అధిక మానవాభివృద్ధిగా మారక పోవచ్చు.
సి) అధిక వృద్ధి మరియు అధిక మానవాభివృద్ధి సాధ్యం కాదు
డి) అధిక వృద్ధి అధిక మానవాభివృద్ధిల సాధ్యత దేశ విధానాలపై ఆధారపడును.

దిగువ నిచ్చిన కోడ్‌ను ఉపయోగించి సరియైన దానిని ఎన్నుకొనండి.
1. బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ, బి, మరియు డి మాత్రమే
4. ఎ, బి, సి, డి

53. క్రింది వానిలో సరికానిది ఏది ?
   1. $NNP_{MP} = GNP_{MP} -$ తరుగుదల
   2. $NNP_{MP} = NNP_{FC} +$ నికర పరోక్ష పన్నులు
   3. $GDP_{MP} = GNP_{MP} +$ విదేశీ నికర కారకాదాయము
   4. $NDP_{FC} = GDP_{FC} -$ స్థిర మూలధన వినియోగం

54. క్రింది వానిలో సరియైనది ఏది ?
   1. స్థూల జాతీయోత్పత్తిలో తరుగుదల ఉంటుంది
   2. విలువ చేర్పు (Value Added)లో బదిలీచెల్లింపులు ఉంటాయి
   3. వ్యష్టి ఆదాయములో పంచపెట్టబడని లాభాలు ఉంటాయి.
   4. వ్యయార్హాదాయంలో ఆదాయపు పన్ను ఉంటుంది

55. మార్కెట్ ధరలలో GNP 1200 కోట్లు, ఆర్థిక వ్యవస్థ మూలధన నిలువ 2000 కోట్లు మరియు వార్షిక తరుగుదల రేటు 10%, పరోక్ష పన్నుల విలువ 300 కోట్లు, సబ్సిడీల విలువ 150 కోట్లు అయితే జాతీయాదాయం ఎంత ?

| | |
|---|---|
| 1. 1050 కోట్లు | 2. 4350 కోట్లు |
| 3. 850 కోట్లు | 4. 1150 కోట్లు |

56. జాతీయాదాయ అకౌంట్లలో క్రింది వానిలో చేర్చేది ?
   ఎ) షేర్లు, బాండ్లు కొనుగోలు
   బి) రెసిడెన్షియల్ పెట్టుబడి విలువ
   సి) స్వయం వినియోగ ఉత్పత్తి విలువ
   డి) మధ్యంతర వస్తువుల విలువ
   క్రింది కోడ్‌ను ఉపయోగించి సరియైన దానిని ఎన్నుకోండి?

| | |
|---|---|
| 1. ఎ & డి మాత్రమే | 2. బి మాత్రమే |
| 3. బి & సి | 4. పి మరియు డి |

57. UNDP వారు రూపొందించే మానవాభివృద్ధి సూచి నిర్మాణం లో గతంతో పోలిస్తే 2010 మానవాభివృద్ధి సూచీ లో వచ్చిన మార్పు
   ఎ) ఆయుర్దాయము కనిష్ట, గరిష్ట విలువల మార్పు
   బి) తలసరి GDPకి బదులు తలసరి GNIని తీసుకొనెను
   సి) HDIలో మూడు అంశాల సగటు గణించేటపుడు అంకమధ్యానికి బదులు గుణ మాధ్యమాన్ని తీసుకొనెను
   క్రింది కోడ్‌ను ఉపయోగించి సరియైన దానిని ఎన్నుకొనండి?

| | |
|---|---|
| 1. బి మాత్రమే | 2. ఎ & బి మాత్రమే |
| 3. ఎ & సి | 4. ఎ, బి & సి |

58. క్రింది గణాంకాలు ఉపయోగించి
   1) $GNP_{FC}$ = 71,047 కోట్లు
   2) పరోక్ష పన్నులు – సబ్సిడీలు = 8344 కోట్లు
   3) తరుగుదల = 4486 కోట్లు
   4) నికర విదేశీ కారకాదాయము = (–) 232 కోట్లు
   అయితే $NDP_{FC}$ ఎంత ?

| | |
|---|---|
| 1. 75137 కోట్లు | 2. 58449 కోట్లు |
| 3. 66329 కోట్లు | 4. 66793 కోట్లు |

59. క్రింది వానిని జత పరచండి?

| | |
|---|---|
| A) C + I + G + X – M | 1. NDP |
| B) GDP – తరుగుదల | 2. $NDP_{FC}$ |
| C) $NDP_{MP}$ – IT + S | 3. వ్యయార్హాదాయం |
| D) వ్యష్టి ఆదాయం –ప్రత్యక్ష పన్నులు | 4. GDP |

   1) A – 4, B – 2, C – 1, D – 3
   2) A – 4, B – 1, C – 2, D – 3
   3) A – 4, B – 1, C – 3, D – 2
   4) A – 1, B – 4, C – 3, D – 2

60. క్రింది వానిలో సరికానిది ఏది?
   ఎ) GNP కంటే GDP అధికంగా ఉన్నపుడు NFIA ఋణాత్మకంగా ఉండును
   బి) GDP ప్రవాహం కాగా NDP నిల్వ
   సి) ప్రస్తుతం దేశంలో జాతీయాదాయాన్ని CSO గణిస్తోంది
   డి) వివిధ కాలాలలో జాతీయాదాయాన్ని సరిపోల్చేందుకు ప్రస్తుత ధరలలో జాతీయాదాయాన్ని తీసుకుంటారు.

| | |
|---|---|
| 1. డి మాత్రమే | 2. ఎ, బి మరియు సి |
| 3. ఎ, బి మరియు డి | 4. బి & డిలు మాత్రమే |

61. క్రింది వానిలో సరికానిది ఏది?
   1. ఉత్పత్తి విలువ, మధ్యంతర వస్తువుల విలువ మధ్య తేడాయే Value Added
   2. ఉపయోగించిన కార్లు డీలరు యొక్క సేవలు GDPలో తీసుకోరు
   3. HDIలో ఆయుర్దాయము, అక్షరాస్యత, ఆదాయము అనే అంశాలు ఉంటాయి
   4. రిచర్డ్ స్టోన్ జాతీయాదాయ విశ్లేషణతో సంబంధం కలిగి ఉండెను.

62. వాస్తవ లేదా నిజ స్థూల దేశీయోత్పత్తి అనగా

1. $\frac{\text{ద్రవ్య స్థూల దేశీయోత్పత్తి}}{\text{ప్రస్తుత సంవత్సర ధరల సూచి}} \times 100$

2. దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవలను ద్రవ్య రూపంలో లెక్కించి ధరల సూచి ద్వారా Deflate చేసిన మొత్తం

3. స్థిర ధరలలో గణించిన నికర దేశీయోత్పత్తికి తరుగుదల చేరిస్తే వచ్చేది

4. పైవన్నీయూ

63. జాతీయాదాయ లెక్కింపులో వ్యయార్హ్వాదాయం

1. GDP + నికర విదేశీ కారక ఆదాయం + బదిలీ చెల్లింపులు – పన్నులు – పంచిపెట్టబడని లాభాలు

2. GNP + నికర విదేశీ కారక ఆదాయము + బదిలీ చెల్లింపులు – పన్నులు + పంచిపెట్టబడని లాభాలు

3. GDP + నికర విదేశీ కారక ఆదాయము + బదిలీ చెల్లింపులు – పన్నులు + పంచిపెట్టబడని లాభాలు

4. GNP + నికర విదేశీ కారక ఆదాయము + బదిలీ చెల్లింపులు – పన్నులు – పంచిపెట్టబడని లాభాలు

64. ఒక దేశ స్థూల జాతీయోత్పత్తి మార్కెట్ ధరలలో రూ. 1,65,080 కోట్లకు సమానం. ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి రూ. 1,54,060 కోట్లు. సబ్సిడీలు రూ. 4560 కోట్లకు అయినపుడు పరోక్ష పన్నుల మొత్తము క్రింది ఏ విలువకు సమానం ?

1. రూ. 15,580 కోట్లు 2. రూ. 6460 కోట్లు

3. రూ. 1,60,520 కోట్లు 4. రూ. 1,69,640 కోట్లు

65. ఒక సంస్థ యొక్క ఉత్పత్తి నుంచి, అది వేరే సంస్థల నుంచి కొనుగోలు చేసిన ఉత్పాదకాలను తీసివేస్తే వచ్చేది

ఎ) మధ్యంతర వస్తు విలువ

బి) పరోక్ష పన్నుల విలువ

సి) Value Added

డి) GDP

1. ఎ మరియు బి 2. సి మరియు డి

3. బి మరియు సి 4. సి మాత్రమే

66. క్రింది వానిలో తప్పుగా చెప్పబడినది ?

1. GDP – NDP = తరుగుదల

2. మార్కెట్ ధరల వద్ద GNP = ఉత్పత్తి కారకాల వ్యయాల వద్ద GNP + నికర పరోక్ష పన్నులు

3. NNP = NDP + నికర ఉత్పత్తి కారకాలు విదేశీ ఆదాయము

4. GNP = NDP + నికర విదేశీ కారక ఆదాయం + స్థిర మూలధనం

67. ఈ క్రింది వానిలో సరియైనది ఏది ?

ఎ) తల్లి తన కుమారుని వద్ద తీసుకొన్న ద్రవ్యము జాతీయ ఆదాయములో చేర్చుతారు

బి) పాత గృహం నుంచి వచ్చే అద్దె జాతీయ ఆదాయములో భాగము

సి) ఇటీవల GDPలో తృతీయ రంగం వాటా సగం కంటే ఎక్కువ ఉంది.

డి) దేశంలో రాష్ట్ర మానవాభివృద్ధి రిపోర్టును మొదటిగా ప్రచురించినది ఆంధ్రప్రదేశ్

1. సి మాత్రమే 2. బి, సి మరియు డి

3. బి మరియు సి 4. ఎ, బి, సి మరియు డి

68. ఇతర విషయాలు స్థిరంగా ఉండి, భారతదేశ వ్యాపారవేత్తలు ఇతర దేశాలలో పెట్టుబడి పెంచడం వల్ల ఆదాయం పెరిగితే?

1. స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుంది

2. స్థూల దేశీయోత్పత్తి పెరుగును

3. స్థూల జాతీయోత్పత్తి మరియు స్థూల దేశీయోత్పత్తి పెరుగును

4. స్థూల జాతీయోత్పత్తి పెరుగును కాని స్థూల దేశీయోత్పత్తి తగ్గును

69. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ రహితమైన వృద్ధి ఉన్నచో, వాస్తవ జాతీయాదాయం, ప్రస్తుత ధరల జాతీయాదాయంతో పోల్చి చూస్తే ?

1. తక్కువ ఉండును 2. సమానంగా ఉండును

3. ఎక్కువ ఉండును 4. పైవి ఏవీ కావు

70. ఇతర విషయాలు స్థిరంగా ఉండి, ప్రభుత్వం పన్నులు పెంచినచో వైయక్తిక వ్యయార్హ ఆదాయం

1. తగ్గుతుంది 2. మారదు
3. పెరుగుతుంది 4. పైవి ఏవీ కాదు

71. 2000 నుండి 2010 సం॥నికి GNP 1000 కోట్లు నుండి 1500 కోట్లకు పెరిగెను. ఇదే కాలంలో ధరల సూచి 100 నుండి 300లకు పెరిగెను. అయితే 2000 సం॥పు ధరలలో 2010 సం॥ నాటి GNP ఎంత ?

1. 1000 కోట్లు 2. 7500 కోట్లు
3. 3000 కోట్లు 4. 500 కోట్లు

72. నికర విదేశీ కారాకాదాయము ఋణాత్మకం అయ్యి నికర పరోక్ష పన్నులు ధనాత్మకమైతే క్రింది వానిలో సరియైనది ఏది?

A) GNP > GDP B) $GNP_{MP}$ > $GNP_{FC}$
C) GDP > GNP D) $GNP_{FC}$ > $GNP_{MP}$

1. A & B 2. B & C
3. C & D 4. A & D

73. నియమిత ఆర్థిక వ్యవస్థలో

1. ఎగుమతుల శూన్యం, దిగుమతులు సానుకూలం
2. దిగుమతుల శూన్యం, ఎగుమతులు సానుకూలం
3. ఎగుమతులు మరియు దిగుమతులు శూన్యం
4. ఎగుమతులు మరియు దిగుమతులు సానుకూలం

74. జాతీయాదాయం లెక్కపెట్టినప్పుడు ఒక వస్తువు విలువను రెండుసార్లు లెక్కింపు చేసే సమస్య ఎప్పుడు ఉత్పన్నమౌతుంది?

1. వరి ధాన్యం మరియు బియ్యం పరిగణనలోకి తీసుకొన్నప్పుడు
2. వరి ధాన్యం మరియు గోధుమలను పరిగణనలోకి తీసుకొన్నపుడు
3. పండ్లు మరియు కూరగాయలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు
4. పంచదార మరియు మిరపను పరిగణనలోకి తీసుకొన్నపుడు

75. క్రింది వానిలో వ్యయార్హ ఆదాయాన్ని గణించేటపుడు

ఎ) జాతీయ ఆదాయము
బి) కార్పోరేట్ పన్నులు, పంచిపెట్టబడిన లాభాలు, సాంఘిక భద్రతా చెల్లింపులు
సి) ఆదాయపు పన్ను, సంపద పన్ను
డి) ప్రభుత్వ, వ్యాపార బదిలీ చెల్లింపులు, జాతీయ ఋణంపై ప్రభుత్వం చెల్లించే వడ్డీ

క్రింది కోడ్‌ను ఉపయోగించి సరియైన దానిని ఎన్నుకొనుము?

1. ఎ + బి – సి – డి 2. ఎ – బి – సి + డి
3. ఎ – బి + సి + డి 4. ఎ – బి + సి – డి

76. ప్రస్తుత ధరలలో జాతీయ ఆదాయము 2 లక్షల కోట్లు, 2010లో ధరల సూచి 250. 2004–05 ఆధార సంవత్సరమైతే వాస్తవ ఆదాయమెంత?

1. 80 వేల కోట్లు 2. 40 వేల కోట్లు
3. 8 వేల కోట్లు 4. 4 వేల కోట్లు

77. క్రింది వానికి సంబంధించి సరియైనది ఏది ?

ఎ) ధరల పెరిగే కాలంలో ప్రస్తుత ధరల్లో NNP, స్థిర ధరల్లో NNP కంటే తక్కువగా ఉంటుంది
బి) ధరలు పెరిగే కాలంలో ప్రస్తుత ధరల్లో NNP, స్థిర ధరల్లో NNP కంటే ఎక్కువగా ఉంటుంది
సి) ధరలు పెరుగుదలతో సంబంధం లేకుండా ప్రస్తుత ధరలో NNP స్థిర ధరలలో NNP సమానంగా ఉండును
డి) ధరల్లో మార్పు లేనప్పుడు ప్రస్తుత ధరల్లో NNP, స్థిర ధరలల్లో NNP సమానంగా ఉండును

1. ఎ మరియు బి 2. ఎ మరియు సి
3. బి మరియు సి 4. బి మరియు డి

78. సంస్థ 'ఎ' పత్తిని ఉత్పత్తి చేసి సంస్థ 'బి'కి 600 రూ.లకు అమ్మెను. సంస్థ 'బి' దారాన్ని ఉత్పత్తి చేసి సంస్థ 'సి'కి 1600 రూ.లకు అమ్మెను. సంస్థ 'సి' దాన్ని వస్త్రంగా తయారు చేసి వినియోగదారునికి రూ. 2600లకి విక్రయించెను. అయితే ఎ, బి, సి సంస్థల Value Addedలు వరుసగా ?
1. 'ఎ' రూ. 600 + 'బి' రూ. 1000 + 'సి' రూ. 2600
2. 'ఎ' రూ. 600 + 'బి' రూ. 1600 + 'సి' రూ. 2600
3. 'ఎ' రూ. 600 + 'బి' రూ. 1600 + 'సి' రూ. 1000
4. 'ఎ' రూ. 600 + 'బి' రూ. 1000 + 'సి' రూ. 1000

79. లాటరీల ఆదాయం, Capital gains, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి సరియైనది ఏది ?
1. లాటరీల ఆదాయం, Capital gains, కలిపి చట్టవ్యతిరేక కార్యకలాపాలను జాతీయోత్పత్తిలో మినహాయిస్తారు.
2. లాటరీల ఆదాయం, Capital gains, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను జాతీయోత్పత్తి నుంచి మినహాయిస్తారు.
3. లాటరీల ఆదాయం కలిపి Capital gains చట్ట వ్యతిరేక కార్యకలాపాలను జాతీయోత్పత్తి నుండి మినహాయిస్తారు
4. పై మూడు మార్కెట్ కార్యకలాపాలు జాతీయోత్పత్తిలో కలుపుతారు

80. క్రింది వానిలో సరియైనది ఏది ?
1. ఆధార సంవత్సరంలో, ప్రస్తుత ధరలలో GDP, స్థిర ధరలలో GDP ఒకేలా ఉండును
2. ప్రస్తుత ధరలలో GDP అనేది ఆధార సంవత్సరం ధరలలో అంతిమ ఉత్పత్తిని హెచ్చిస్తే వచ్చును
3. స్థిర ధరలలో GDP అనేది ఆధార సంవత్సర ధరలలో అంతిమ ఉత్పత్తిని హెచ్చిస్తే వచ్చును
4. ప్రస్తుత సంవత్సరం ధరలలో, ప్రస్తుత ధరలలో GDP, స్థిర ధరలలో GDP ఒకేలా ఉండును.

1. 1 మరియు 3 2. 1 మరియు 2
3. 3 వరియు 4 4. 2 మరియు 4

81. క్రింది అంశాలకు సంబంధించి
నామమాత్రపు GNP మార్పు శాతం = 1.8
జనాభా మార్పు శాతం = 0.5
ధరలస్థాయి శాతం = 1.3
వాస్తవ తలసరి GNP మార్పు శాతం ఎంత ?
1. సున్న 2. 0.5
3. 1.0 4. 1.3

82. క్రింది వానిని జత పరచండి ?

| | |
|---|---|
| A) Poverty and Unbritish rule in India | 1) హిక్స్, ముఖర్జి |
| B) Wealth and Taxible Capacity of India | 2) దాదాబాయి నౌరోజి |
| C) Consumer expenditure in India | 3) షా మరియు కంబట్టా |
| D) The frame work of the Indian Economy | 4) ఆర్.సి. దేశాయ్ |

A B C D A B C D
1. 2 4 3 1 2. 2 3 4 1
3. 2 1 4 3 4. 2 3 1 4

83. క్రింది వానిలో భిన్నమైనది ఏది ?
1. Value Added Method
2. Factor Payment Method
3. Net Export Method
4. Consumption and Investment Method

84. క్రింది వానిలో సిద్ధాంత రీత్యా రాష్ట్రాదాయం లేదా నికర రాష్ట్రోత్పత్తి అని దేనిని పిలుస్తారు ?
1. Gross Value output – Intermediate Inputs – Net IT – D
2. Gross Value Output – Intermediate Inputs
3. GVA – CFC
4. Gross Value output – Intermediate Input – D– S

85. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అంశంలో రాష్ట్రాదాయాన్ని దేని ద్వారా గణిస్తారు ?
1. Industrial Origion Method
2. Net Output Method
3. Distributed Share Method
4. Income disposal Method

86. క్రింది వానిని జత చేయండి

| | |
|---|---|
| ఎ) ప్రస్తుత ధరలు | 1. మార్కెట్ ధరలు |
| బి) స్థిర ధరలు | 2. Gross Value Added |
| సి) తరుగుదల | 3. నిజ జి.ఎన్.పి. (Real GNP) |
| డి) నికర పరోక్ష పన్నులు | 4. నామమాత్రపు జి.ఎన్.పి. (Nominal GNP) |

| ఎ బి సి డి | ఎ బి సి డి |
|---|---|
| 1. 4 3 1 2 | 2. 1 2 3 4 |
| 3. 4 3 2 1 | 4. 1 3 4 2 |

87. క్రింది వానిలో సరియైనది ఏది
ఎ) Compensation of Employees - గ్రాట్యుటీ
బి) Operating Surplus - రాయల్టీ
సి) Mixed Income - వడ్రంగి ఆదాయం
1. బి, సి మాత్రమే 2. ఎ మాత్రమే
3. ఎ, బి మరియు సి 4. ఎ, బి మాత్రమే

88. క్రింది వానిలో ఒకటి పెట్టుబడి వ్యయంలో భాగం కాదు
1. నూతన ఇండ్ల నిర్మాణంపై వ్యయం
2. ఇన్వెంటరీలలో వచ్చే మార్పు
3. నూతన టి.వి. కొనుగోలు పై ఖర్చు
4. ఎక్విప్‌మెంట్‌పై చేసే ఖర్చు

89. క్రింది వానిలో సరికానిది ఏది
1. 11వ ప్రణాళికలో రెండవ సంవత్సరం అల్ప GDP వృద్ధి రేటు నమోదైంది
2. 11వ ప్రణాళిక మొదటి సంవత్సరం అధిక వృద్ధిరేటు నమోదైంది
3. 2009-10 (Q) అంచనాలలో పారిశ్రామిక రంగం కంటే, వర్తకం రవాణా సమాచారాల వాటా తక్కువగా ఉంది
4. 10వ ప్రణాళికలో అత్యల్ప తలసరి ఆదాయ వృద్ధి మొదటి సంవత్సరం నమోదైంది

90. జాతీయాదాయాన్ని విభిన్న కోణాల నుంచి పరిశీలించి నపుడు సగం కంటె ఎక్కువ ఆదాయం ఈ రంగం నుండి లభ్యం కాలేదు
1. సేవా రంగం 2. పట్టణ ప్రాంతం
3. వ్యవస్థీకృత రంగం 4. ప్రైవేటు రంగం

91. జాతీయాదాయాన్ని గణించేటపుడు లెక్కలోకి తీసుకొనేవి
ఎ) జాతీయం చేసిన పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగుల జీతాలు
బి) సింగరేణి కాలరీలో కార్మికునకు ఉచితంగా ఇచ్చిన యూనిఫాం
సి) రిటైర్డ్ ప్రిన్స్‌పల్ సెక్రటరీకి ఇచ్చే పించన్లు
డి) ఆస్ట్రేలియాలో పెట్టిన పెట్టుబడిపై వచ్చే నికర వడ్డీ
ఇ) పోటీలో గెలుపొందిన ప్రైజ్
క్రింది కోడ్‌ను ఉపయోగించి సరియైనది ఎన్నుకొనండి
1. ఎ, బి, సి 2. ఎ, బి, డి
3. ఎ, బి, డి, ఇ 4. అన్నీయూ

92. మూడు రంగాల ఆర్థిక వ్యవస్థకు సంబంధించి క్రింది వానిని జత చేయండి

| *<u>భాగం - ఎ</u>* | *<u>భాగం - బి</u>* |
|---|---|
| ఎ) గృహ రంగ వ్యయం | 1. అప్పు ఇచ్చే వారికి, తీసుకొనేవారికి మధ్యవర్తిత్వం |
| బి) సంస్థల రంగ వ్యయం | 2. పన్నులు, పొదుపు, కారకాల ప్రతిఫలాలు |
| సి) ప్రభుత్వ రంగ వ్యయం | 3. వినియోగం, పొదుపు, పన్నులు |
| డి) మూలధన మార్కెట్ | 4. కారక, వస్తు సేవలపై వ్యయం, బదిలీ చెల్లింపులు |

1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-3, బి-2, సి-1, డి-4

93. మానవాభివృద్ధి నివేదిక 2010లోని అంశాలకు సంబంధించి సరికాని ఏది

1) భారత HDI విలువ 1980 నుండి 2010 మధ్య 70% పెరిగింది
2) 1980–2010 మధ్య భారత్‌లో తలసరి ఆదాయం ఆయుర్దాయం, అక్షరాస్యతల కంటె ఎక్కువగా పెరిగెను
3) 2010 HDRలో Inequality adjusted HDI, Gender Inequality Index, Multidemensional Poverty Index లను నూతనంగా ప్రవేశపెట్టెను
4) మధ్య మానవాభివృద్ధి దేశాల సగటు HDI విలువ కంటే, భారత్ HDI విలువ తక్కువగా ఉంది

94. ప్రణాళికా సంఘం రూపొందించిన జాతీయ మానవాభి వృద్ధి నివేదిక (2001)కు సంబంధించి సరికానిది ఏది

1. HDI విలువలు 0.367 నుంచి 0.638 మధ్యగలవు
2. జాతీయ HDI విలువ కంటే రాష్ట్ర HDI విలువ తక్కువగా ఉంది
3. రాష్ట్రాల మధ్య ఆదాయ అసమానతలు కంటే, రాష్ట్రాల మధ్య HDI అసమానతలు ఎక్కువగా ఉన్నవి
4. 15 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానాన్ని పొందినది

95. 2010–11(ఎ) జాతీయ, రాష్ట్ర ఆదాయ అంచనాలను జత చేయండి :

| ***తలసరి ఆదాయం*** | ***జాతీయ, రాష్ట్ర స్థాయి*** |
|---|---|
| ఎ. రూ. 36003 | 1. భారత తలసరి ఆదాయం ప్రస్తుత ధరలలో |
| బి. రూ. 39240 | 2. భారత తలసరి ఆదాయం స్థిర ధరలలో |
| సి. రూ. 54527 | 3. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం ప్రస్తుత ధరలలో |
| డి. రూ. 60224 | 4. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం స్థిర ధరలలో |

| ఎ బి సి డి | ఎ బి సి డి |
|---|---|
| 1. 2 4 3 1 | 2. 2 4 1 3 |
| 3. 4 2 3 1 | 4. 4 2 1 3 |

96. క్రింది వానిలో సరికానిది ఏది

1. మానవాభివృద్ధి సూచీలో హైదారబాద్ జిల్లా ప్రథమ స్థానంలో ఉంది
2. A.P.H.D.Rని ఆర్థిక గణాంక శాఖ తయారు చేసింది
3. 2009–10 (Q) తలసరి ఆదాయంలో శ్రీకాకుళం అట్టడుగు స్థానంలో ఉంది
4. 1990 దశకంలో రాష్ట్రంలో తలసరి ఆదాయ వృద్ధి రేటు పెరగడానికి జనాభా పెరుగుదల రేటు తగ్గుట కారణం

97. క్రింది వానిలో

ఎ) వ్యవసాయ రంగంలో వ్యయసాయదారుల అనుపాతం తగ్గుచున్నది

బి) వ్యవసాయరంగంలో వ్యవసాయ శ్రామికుల అనుపాతం తగ్గుచున్నది

సరియైనదాన్ని ఎన్నుకొనండి :

| | |
|---|---|
| 1. ఎ మాత్రమే | 2. బి మాత్రమే |
| 3. ఎ మరియు బి | 4. ఎ కాదు, బి కాదు |

98. క్రింది వానిలో సరియైనది ఏది

1. రాష్ట్ర GSDPలో వ్యవసాయం అనుబంధ రంగాల వాటా తగ్గుచూ వచ్చి నేడు చివరి స్థానంలో ఉంది
2. రాష్ట్ర GSDPలో వ్యవసాయం అనుబంధ రంగాల వాటా తగ్గుతూ వచ్చి, నేడు సేవలు తర్వాత స్థానంలో ఉంది
3. రాష్ట్రం GSDPలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవల వాటాల క్రమం భారత జాతీయాదాయ క్రమానికి భిన్నంగా ఉంది
4. వ్యవసాయం అనుబంధ రంగాలలో GSDPలో అతి తక్కువ వాటా చేపల పెంపకానిది

99. జాతీయ ఉత్పత్తిపై క్రింది వ్యవహారాలు ఏ విధమైన ప్రత్యక్ష ప్రభావాన్ని చూపును. (మిగిలిన అంశాలలో మార్పు లేనపుడు)

ఎ) Mr. X తన పాత కారును లక్ష రూపాలయకు అమ్మి నూతన కారును 1 లక్ష రూపాయిలకు కొనెను

బి) Mr. Y తక్కువ రేటు నూతన కారును $\frac{1}{2}$ లక్ష రూపాయిలకు కొని, మిగిలిన $\frac{1}{2}$ లక్షల రూపాయిలతో షేర్లు కొనెను.

క్రింది వానిలో సరియైనది ఎన్నుకొనండి

1. ఇవి 1 లక్ష రూ॥, మరియు $\frac{1}{2}$ లక్ష రూ॥ తగ్గుదలకు దారి తీయును
2. ఇవి 1 లక్ష రూ॥, మరియు $\frac{1}{2}$ లక్ష రూ. పెరుగుదలకు దారి తీయును
3. ఇవి 1 లక్ష రూ., మరియు 1 లక్ష రూ. పెరుగుదలకు దారి తీయును
4. ప్రతి వ్యవహారంలో 1 లక్ష రూ. తగ్గును

100. 2001లో ఆంధ్రప్రదేశ్‌లో సేవల రంగం వాటా
1. GSDPలో 55% శ్రమలో 40%
2. GSDPలో 50% శ్రమలో 40%
3. GSDPలో సగం కంటే ఎక్కువ, శ్రమలో $\frac{1}{4}$ కంటే ఎక్కువ
4. GSDPలో సుమారు సగం, శ్రమలో $\frac{1}{4}$ కంటె తక్కువ

$\frac{1}{2}$

## KEY

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1) | 1 | 26) | 2 | 51) | 3 | 76) | 1 |
| 2) | 2 | 27) | 3 | 52) | 3 | 77) | 4 |
| 3) | 3 | 28) | 4 | 53) | 3 | 78) | 4 |
| 4) | 3 | 29) | 2 | 54) | 1 | 79) | 2 |
| 5) | 3 | 30) | 3 | 55) | 3 | 80) | 1 |
| 6) | 3 | 31) | 3 | 56) | 3 | 81) | 1 |
| 7) | 4 | 32) | 4 | 57) | 4 | 82) | 2 |
| 8) | 3 | 33) | 4 | 58) | 4 | 83) | 3 |
| 9) | 2 | 34) | 4 | 59) | 2 | 84) | 1 |
| 10) | 2 | 35) | 3 | 60) | 4 | 85) | 3 |
| 11) | 4 | 36) | 3 | 61) | 2 | 86) | 3 |
| 12) | 4 | 37) | 4 | 62) | 4 | 87) | 3 |
| 13) | 3 | 38) | 3 | 63) | 1 | 88) | 3 |
| 14) | 1 | 39) | 1 | 64) | 1 | 89) | 3 |
| 15) | 4 | 40) | 2 | 65) | 4 | 90) | 3 |
| 16) | 4 | 41) | 3 | 66) | 4 | 91) | 2 |
| 17) | 4 | 42) | 3 | 67) | 3 | 92) | 3 |
| 18) | 3 | 43) | 1 | 68) | 1 | 93) | 1 |
| 19) | 3 | 44) | 3 | 69) | 2 | 94) | 3 |
| 20) | 1 | 45) | 3 | 70) | 1 | 95) | 2 |
| 21) | 2 | 46) | 2 | 71) | 4 | 96) | 2 |
| 22) | 3 | 47) | 4 | 72) | 2 | 97) | 1 |
| 23) | 3 | 48) | 2 | 73) | 3 | 98) | 1 |
| 24) | 4 | 49) | 4 | 74) | 1 | 99) | 2 |
| 25) | 1 | 50) | 2 | 75) | 2 | 100) | 4 |